:: " శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం " ::

:: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన - 24.09.2021 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

**01.** పల్లవి : కంటి శుక్రవారము గడియ లేడింట ।
అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**02.** చరణం : సొమ్ములన్నీ కడపెట్టి సొంపుతో గోణముగట్టి ।
కమ్మని కదంబము కప్పు పన్నీరు ।
చెమ్మతోను వేష్టువలు రొమ్ముతల మొలజుట్టి ।
తుమ్మెద మైచాయతోన నెమ్మదినుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**03.** చరణం : పచ్చ కప్పురమే నూరి పసిడి గిన్నెలనించి ।
తెచ్చి శిరసాదిగ దిగనలది ।
అచ్చెరపడి చూడ అందరి కన్నులకింపై ।
నిచ్చమల్లె పూవువలె నిటుతానుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**04.** చరణం : తట్టుపునుగే కూరిచి చట్టలు చేరిచి నిప్పు ।
పట్టి కరగించు వెండి పళ్యాలనించి ।
దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది ।
బిట్టు వేడుక మురియుచుండే బిత్తరి స్వామిని ॥ ॥ కంటి ॥

\- - -